### పేద మహిళలకు మేలు..



దిలావర్‌పూర్ అక్టోబర్ 18: సౌభాగ్యలక్ష్మి పథకం మహిళలందరికీ వరం. ఆడబిడ్డలకు ప్రతి నెల రూ.3వేలు ఇస్తామని బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోలో పెట్టడం సంతోషంగా ఉంది. సీఎం కేసీఆర్ ఇచ్చిన మాటను నిలబెట్టుకునే మనసున్న గొప్ప లీడర్. గతంలో చెప్పినవే కాకుండా, చెప్పనివి కూడా చేసిండు. మహిళలందరూ ఇప్పుడు ఆర్థికంగా నిలదొక్కుకునేలా ఆయన అనేక పథకాలను అమలు చేస్తున్నడు. ఇప్పుడు కూడా చెప్పినవన్నీ చేస్తడు. సౌభాగ్యలక్ష్మి పేదోళ్లకు మంచి చేస్తది. మహిళలు అర్థికంగా నిలదొక్కుకుంటేనే కుటుంబం బాగుపడతది. అందరికీ మంచి జరుగుతది. అదే సీఎం కేసీఆర్ గుర్తించిండు.

**- అక్షర, దిలావర్‌పూర్**

### భృతి సంతోషదాయకం



మామడ, అక్టోబర్18: బీఆర్ఎస్ మ్యానిఫెస్టో పేదలకు అనుకూలంగా ఉంది. ఎన్నికల అనంతరం మహిళలందరికీ రూ.3వేల చొప్పున భృతి ఇస్తామని సీఎం కేసీఆర్ చెప్పిన్రు. పోరాడి సాధించుకున్న రాష్ర్టాన్ని సీఎం కేసీఆర్ అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తున్నరు. మహిళా సంక్షేమం కోసం ప్రాధాన్యమిస్తున్నరు. గ్యాస్ సిలిండర్‌ను రూ.400కే ఇస్తామనడం ఆనందంగా ఉంది. ఈ నిర్ణయం పేదలకు ఎంతో మేలు చేస్తుంది. పేద, మధ్య తరగతి ప్రజలు అన్ని వర్గాల వారి బాగోగుల కోసం సీఎం కేసీఆర్ నిరంతరం కృషి చేస్తున్నారు.

**- పారెడి రాజ్యలక్ష్మి, పొన్కల్**

### మా కష్టాలు సీఎం సార్‌కే తెలుసు..



ఖానాపూర్, అక్టోబర్ 18: పేదల కష్టాలు దృష్టిలో పెట్టుకొని సీఎం కేసీఆర్ మ్యానిఫెస్టో ప్రకటించడం సంతోషంగా ఉంది. కూలీ, వ్యవసాయం పనులు చేసుకొని కుటుంబాన్ని పోషించుకుటున్నం. మహిళలకు నెలకు రూ. 3 వేల జీవన భృతి ఇస్తున్నం. సీఎం కేసీఆర్ సారు హామీ ఇవ్వడం బాగుంది. జీవన భృతితో పేదలకు ఎంతో మేలు జరుగుతుంది. జీవన భృతికి శ్రీకారం చుట్టిన సీఎం కేసీఆర్ సారుకు కృతజ్ఞతలు. బీఆర్ఎస్‌కు రానున్న రోజుల్లో మహిళలమంతా అండగా ఉంటం. మళ్లీ కారు గుర్తుకు ఓటు వేసి కేసీఆర్ రుణం తీర్చుకుంటం.

**- పల్లెర్ల గంగవ్వ, తర్లపాడు**

### అద్భుత నిర్ణయం..



భైంసాటౌన్, అక్టోబర్ 18: సీఎం కేసీఆర్ విడుదల చేసిన మ్యానిఫెస్టో చాలా బాగుంది. ముఖ్యంగా మహిళలకు సౌభాగ్యలక్ష్మి పేరిట ప్రతినెలా రూ. 3 వేల భృతి కల్పించడం గొప్ప వరం. మాలాంటి పేదోళ్లకు సీఎం కేసీఆర్ ఇచ్చే బహుమానం గృహలక్ష్మి, ఆరోగ్యలక్ష్మి, కళ్యాణలక్ష్మి, స్త్రీ నిధి వంటి పథకాలతో మహిళలకు ఎంతో లబ్ధి చేకూరింది. ఇప్పటికే మహిళలంతా స్త్రీ నిధి ద్వారా ఆయా వ్యాపారాల్లో రాణించి ఆర్థికంగా బలపడుతున్నారు. ఇప్పుడు మహిళా స్వశక్తి గ్రూపులకు సొంత భవనాలు నిర్మిస్తామనడం గర్వించదగ్గ విషయం. ఇదో గొప్ప నిర్ణయం.

**- గోదావరి బాయి, భైంసా**

# మహిళలకు వరం
# సౌభాగ్యలక్ష్మి

- బీపీఎల్ కుటుంబాల మగువలకు భృతి రూ.3000
- బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో చేర్చడంపై అతివల ఆనందహేల
- సీఎం కేసీఆర్ సార్ మాట ఇస్తే హామీ నెరవేరుస్తాడని వ్యాఖ్య

ఆదిలాబాద్, అక్టోబర్ 18(నమస్తే తెలంగాణ) : మహిళ సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది. కుటుంబాల పోషణలో మహిళల పాత్ర కీలకం కావడంతో వారి పేరిట పలు సంక్షేమ పథకాలను అందజేయడంతో పాటు ఉద్యోగ, ఉపాధి రంగాల్లో మహిళలను ప్రోత్సహిస్తున్నది. మహిళా సంఘాలకు రుణాలు పంపిణీ చేస్తూ వారు వివిధ రంగాల్లో వ్యాపారులు చేసుకునేలా చేయూతనందిస్తుంది. మహిళలు రాజకీయాలలో రాణించేలా వారికి స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నది. ఒంటరి మహిళలకు, వితంతువులకు, బీడీ కార్మికులకు ప్రతి నెల పింఛన్లు మంజూరు చేస్తూ వారికి ఆర్థిక సాయం అందిస్తుంది. మహిళా సంఘాల సభ్యులు వడ్డీలేని రుణాలు తీసుకుంటూ వ్యాపారులు చేస్తూ వారి ఉపాధిని మెరుగుపర్చుకుంటున్నారు. కేసీఆర్ కిట్లు, కేసీఆర్ న్యూట్రిషన్ కిట్‌లు, అమ్మఒడి, ఆరోగ్యలక్ష్మి, గృహలక్ష్మి, సఖీ కేంద్రాలు, పేదింటి ఆడపిల్లల వివాహాల కోసం అమలు చేస్తున్న కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లాంటి పథకాలు మహిళలకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తున్నారు. మహిళల రక్షణ కోసం ఏర్పాటు చేసిన షీం టీంలు ఎంతో ఉపయోగపడుతున్నాయి.

రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం ఇప్పటికే పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తుండగా ముఖ్యమంత్రి కేసీఆర్ విడుదలు చేసిన ఎన్నికల మ్యానిఫెస్టోలో మహిళలు మరింత ప్రాధాన్యం లభించింది. సౌభాగ్యలక్ష్మీ పథకంలో భాగంగా అర్హులైన పేదకుటుంబాల మహిళలకు ప్రతి నెల రూ.3 వేల గౌరవభృతి అందజేస్తామని ముఖ్యమంత్రి కేసీఆ ర్ ప్రకటించారు. బీఆర్ఎస్ సర్కారు అందించే ఈ సాయం వారికి ఎంతో ఉపయోగపడునుంది. కుటుంబాల పోషణలో భాగంగా అవసరాల కోసం, ఇతర ఖర్చులకు సౌభాగ్యలక్ష్మీ పథకం డబ్బులు ఎంతో ఉపయోగపడుతాయని మహిళలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఎన్నో పథకాల ద్వారా వివిధ రంగాల్లో మహిళలకు చేయూతనందిస్తున్న బీఆర్ఎస్ సర్కారు మరో పథకం తీసుకురావడం సంతోషకరమైన మహిళలు అంటున్నారు.



### సీఎం కేసీఆర్ అంటే నమ్మకం..



తాంసి, అక్టోబర్ 18: సీఎం కేసీఆర్ అంటే రాష్ట్ర ప్రజలకు ఓ నమ్మకం. ఆయన మాట ఇస్తే తప్పే వ్యక్తి కాదు. పెరి గిన నిత్యావసరధరలతో సామాన్యులు చాలా ఇబ్బంది పడుతున్నారు. ప్రతి నెలా సరుకులు కొనాలంటే భారంగా ఉంది. పేద మహిళల కష్టాలు అర్థం చేసుకొని సౌభాగ్యలక్ష్మితో రూ.3 వేలు ఇస్తామని బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించడం ఆనందం గా ఉంది. లక్షలాది కుటుంబాలకు ఎంతో మేలు జరుగు తుంది. గత ఎన్నికల్లో హామీ ఇవ్వకు అనేక పథకాలు తీ సుకువచ్చి అమలు చేసిండు. దీంతో రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ ప్రభుత్వంపై నమ్మకం కుదిరింది. ఒక వర్గం అని కాకుండా ప్రజలందరికీ ఆమోదయోగ్యమైన పాలన అందించి రెండు దఫాలుగా అధికారంలోకి వచ్చి రుజువు చేసుకున్నాడు. మూడోసారి కూడా ఆయనే సీఎం కావాలి. అట్లయితనే పేదలు, మహిళలు, అన్ని వర్గాల ప్రజలు బాగుపడుతరు. సౌభాగ్యలక్ష్మి పథకం ప్రతి కుటుంబంలో వెలుగులు నింపడం ఖాయం

**- దర్శనాల సునీత, పొన్నారి**



### మహిళలకు పండుగ ముందే వచ్చినట్లు ఉంది..

తాంసి, అక్టోబర్ 18: సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టో అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకునేలా ఉంది. తెల్ల రేషన్ కార్డుదారులకు కేసీఆర్ బీమా పథకం చాలా బాగుంది. అలాగే నిరుపేదల మహిళల కోసం సౌభాగ్య లక్ష్మి పథకంతో రూ.3 వేలు ఇస్తామనడం అభినందనీయం. మహిళాలోకానికి బతుకమ్మ పండుగ ముందే వచ్చినట్లు ఉంది. గతంలో ఇంత మంచి ఆలోచన ఏ పార్టీ చేయలేదు. ప్రజలు బీఆర్ఎస్ పాలననే కోరుకుంటున్నారు. ఈపథకంతో బీఆర్ఎస్ పార్టీ చిరస్థాయిగా నిలిచిపోతుంది.

**- ప్రేమల, గృహిణి, హస్నాపూర్, మండలం తాంసి**

### పేదోళ్ల దీపం.. సౌభాగ్యలక్ష్మి

మా కులవృత్తితో పాటు కూలినాలీ చేస్తుంటాం. నా భర్త ఈశ్వర్ , నేను కలిసి వృత్తి పని చేసుకుంటం. మాకు ముగ్గురు ఆడపిల్లలు కాగా ఇద్దరి పెళ్లిళ్లయ్యాయి. చిన్న బిడ్డ చదువుకుంటున్నది. ఒకరికి కళ్యాణలక్ష్మి వచ్చింది. ఇంకో బిడ్డకు దరఖాస్తు చేసినం. సీఎం కేసీఆర్ సారు సౌభాగ్యలక్ష్మి పథకం ఇస్తమని చెప్పిన్రు. ఈ పథకం కింద మాకు , మాతోటి పేదలకు నెలకు రూ 3 వేలు అందించడం మామూలు మాట కాదు పేదోళ్ల ఇంట్లో ఈ పథకం దీపం అయితది. మా గ్రామంలనే నూరుమందికి ఎక్కువ సౌభాగ్యలక్ష్మి వస్తది.

**- కొండూర్ గంగమ్మ, ఇందిరానగర్, భీంపూర్ మండలం**





## బతుకమ్మ.. బతుకమ్మ ఉయ్యాలో..

బతుకమ్మతో తరలివస్తున్న యువతులు

నిర్మల్ చైన్‌గేట్, అక్టోబర్,18: నిర్మల్ పట్టణంలోని చాణక్య జూనియర్, డిగ్రీ కళాశాలలో బుధవారం బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు రంగు రంగుల పూలతో బతుకమ్మ లను పేర్చి ఊయల పాటలు పాడారు. వేడుకల్లో అల్లోల దివ్యారెడ్డి పాల్గొన్నారు. విద్యార్థినులతో కలిసి నృత్యాలు చేశారు. కార్యక్రమంలో కళాశాలల కరస్పాండెంట్ నర్సారెడ్డి, ప్రిన్సిపాల్ జనార్దన్‌రెడ్డి, గోవర్ధన్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



గౌరమ్మను పూజిస్తున్న దివ్యారెడ్డి

## బీఆర్ఎస్‌లోకి భారీ చేరికలు

సోన్, అక్టోబర్ 18: నిర్మల్ నియోజకవర్గంలోని బీఆర్ఎస్ పార్టీలోకి పెద్ద ఎత్తున చేరికలు కొనసాగుతున్నాయి. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధి, సబ్బండ వర్గాలకు అందుతున్న సంక్షేమ ఫలాలను స్వాగతిస్తూ వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు గులాబీ కండువా కప్పుకుంటున్నారు. బుధవారం సోన్ మండలంలోని సిద్ధులకుంట గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు భూమారెడ్డి, గంగారెడ్డి ఆధ్వర్యంలో మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి సమక్షంలో గులాబీ గూటికి చేరారు. రాష్ట్ర మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి సహకారంతో నిర్మల్ జిల్లా ఎంతో అభివృద్ధి జరిగిందని, రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి జరగాలంటే మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డితోనే సాధ్యమవుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సోన్ బీఆర్ఎస్ మండల కన్వీనర్ మోహినొద్దీన్, ఆత్మ చైర్మన్ గంగారెడ్డి, నాయకులు గౌతంరెడ్డి, అల్లోల మురళీధర్‌రెడ్డి, సతీశ్ రెడ్డి, తదితరులున్నారు.



పార్టీలో చేరుతున్న వారికి కండువా కప్పతున్న మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి

## రూ. 40 లక్షలు పట్టివేత

నేరడిగొండ, అక్టోబర్ 18: మండలంలోని రోల్ మామడ టోల్ ప్లాజా వద్ద ఎన్నికల నిబంధనలను అతిక్రమించి తీసుకెళ్తున్న రూ.40 లక్షలు నగదును అధికారులు పట్టుకున్నారు. ఉట్నూర్ డీఎస్పీ నాగేంద్ర తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రోజువారీ తనిఖీల్లో భాగంగా నేరడిగొండ ఎస్ఐ సాయన్న, ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారిణి రాథోడ్ రాధ వాహనాలు తనిఖీ చేస్తున్నారు. నిర్మల్ వైపు నుంచి ఆదిలాబాద్ వైపు వెళ్తున్న స్కోడా కారు (ఎంహెచ్ 44టీ2678)ను తనిఖీ చేశారు. అందులో డబ్బులు ఉన్న బ్యాగును అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వివరాలు అడగ్గా మహారాష్ట్రలోని బీడ్ జిల్లా పల్లి వైజనాథ్ గ్రామం నుంచి జై అంబే ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూట్ గురించి మహారాష్ట్రలోని తూంసరి జిల్లాకు తరలిస్తున్నట్లు తెలిపారు. ఆ డబ్బును తాను స్కూల్ కొనుగోలు కోసం తీసుకెళ్తున్నట్లు చెప్పారు. అయితే వాటికి సంబంధించిన ఎలాంటి పత్రాలు లేవని తెలిపారు. అనంతరం ఆ డబ్బులను లెక్కించగా అందులో రూ.40 లక్షలు ఉన్నట్లు గుర్తించామని పేర్కొన్నారు. ఐటీ వారికి ఈ డబ్బులు అప్పజెప్పనున్నట్లు డీఎస్పీ వివరించారు. ఇందులో ఇచ్చోడ సీఐ చంద్రశేఖర్, పోలీసులు పాల్గొన్నారు.